ప్రకాశం జిల్లా తేది:19.02.2024

స్పందన ఫిర్యాదులకు చట్ట పరిధిలో సత్వర పరిష్కారం: ప్రకాశం జిల్లా పోలీసులు

ప్రకాశం జిల్లా పోలీస్ స్పందనకు 86 పిర్యాదులు

ప్రజా ఫిర్యాదుల పరిష్కారం కొరకు సోమవారం 'స్పందన' కార్యక్రమంను జిల్లా పోలీసు కార్యాలయంలో ప్రకాశం జిల్లా ఎస్పీ శ్రీ పి.పరమేశ్వర రెడ్డి ఐ.పి.యస్ గారి ఆదేశాల మేరకు అడిషనల్ ఎస్పీ(క్రైమ్) శ్రీధర్ రావు గారు మరియు పోలీసు అధికారులు నిర్వహించారు. జిల్లా నలుమూలల నుంచి వచ్చిన ఫిర్యాదుదారుల అర్జీలను పోలీస్ అధికారులు స్వీకరించి, వారితో మాట్లాడి వారి యొక్క సమస్యల పూర్వాపరాలను అడిగి తెలుసుకొని, వాటిని చట్టపరిధిలో పరిష్కరిస్తామని ఫిర్యాదిదారులకు భరోసా కల్పించారు. అందిన ఆయా ఫిర్యాదులపై సంబందిత పోలీస్ స్టేషన్ అధికారులతో మాట్లాడి స్పందన కార్యక్రమానికి వచ్చిన ఫిర్యాదులన్నింటిపై చట్టప్రకారం విచారణ జరిపి, నిర్దేశించిన గడువులోగా ఫిర్యాదుదారుల సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని సంబంధిత పోలీసు అధికారులను ఆదేశించారు.

ఈ రోజు స్పందన కార్యక్రమంలో వచ్చిన ఫిర్యాదుల్లో కొన్ని...

బ్యాంకుల నుండి సబ్సిడీ లోన్లు ఇప్పిస్తానని నమ్మించి తన మరియు మరో కొంతమంది వద్ద కొంత డబ్బులు తీసుకొని, వారి ఆధార్ కార్డులు, ఇతర ప్రూఫ్ లు పెట్టి ఒంగోలుకు చెందిన ఆనంద్ మరియు మరొక వ్యక్తి షోరూంలో ఎలక్ట్రానిక్ వస్తువులు తీసుకోని, లోన్ ఇప్పించకపోగా కట్టిన డబ్బులు అడుగుతుంటే ఇవ్వటం లేదని ఒంగోలుకు చెందిన ఒక మహిళ ఫిర్యాదు.

చీటి పాట పేరుతో తన వద్ద నుండి ఒంగోలు కు చెందిన సీతమ్మ అనే ఆమె చివరి వరకు డబ్బులు కట్టించుకొని చివరకు చీటి పాట డబ్బులు అడుగుతుంటే ఇవ్వడంలేదని ఒంగోలుకు చెందిన అనిల్ కుమార్ అనే వ్యక్తి పిర్యాదు.

ఈ స్పందన కార్యక్రమంలో ఒంగోలు డిఎస్పీ యం.కిషోర్ బాబు, దిశ డిఎస్పీ CH.శ్రీనివాసరావు, ట్రాఫిక్ డిఎస్పీ V. శ్రీనివాసరావు, ప్యానెల్ అడ్వొకేట్ బివి.శివరామకృష్ణ, స్పందన ఎస్సైలు మరియు సిబ్బంది పాల్గొన్నారు





